


'స్పందన'ను వినియోగించుకోవాలి : కలెక్టర్

ప్రజాశక్తి - కైకలూరు

స్పందన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ సూచించారు. సోమవారం స్థానిక సిఎస్ఆర్ గార్డెన్‌లో నియోజకవర్గ, జిల్లాస్థాయి అధికారులు స్పందన నిర్వహించారు. జెసి బి.లావణ్యవేణి, జెడ్‌పి సిఇఒ రవికుమార్, డిఆర్‌డిఎ పిడీ విజయరాజు, ఆర్‌డిఒ కె.పెంచలయ్య, డిఎస్‌పి రవీంద్రనాథ్‌తో కలిసి ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ స్పందన కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారన్నారు. గ్రామాల్లోని ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ కార్యక్రమం వేదికగా నిలుస్తుందన్నారు. అనంతరం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. నియోజకవర్గపరిధిలో 275 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు, ఎంఎల్‌సి జయమంగళ వెంకటరమణ, ఆయా మండలాల రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


నూజివీడులో..


జంగారెడ్డిగూడెంలో..


భీమడోలులో..

అరుణ పతాక రెపరెపలు

వాడవాడలా ఘనంగా మేడే వేడుకలు - పోరాటాలతోనే హక్కుల సాధన - నేతల పిలుపు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో మేడే వేడుకలను కార్మికులు సోమవారం ఘనంగా నిర్వహించారు. సిఐటియు, సిపిఎం, ఇతర కార్మిక, ప్రజాసంఘాల ఆధ్వర్యాన తెల్లవారుజాము నుంచే అరుణపతాక ఆవిష్కరణలు చేపట్టారు. ఓ పక్క జోరున వర్షం కురుస్తున్నప్పటికీ కార్మికులు, ఉద్యోగులు మేడే వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలుచోట్ల భారీ ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో నేతలు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐక్యపోరాటాలతోనే కార్మిక హక్కులను సాధించగలమని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.



ఏలూరులో ర్యాలీ

ఏలూరు అర్బన్ : మే డే స్ఫూర్తితో బిజెపి ప్రభుత్వతిరేక మతోన్మాద కార్పొరేట్ సంస్థల అనుకూల విధానాలను తిప్పికొట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి, ఏలూరు నగర కార్యదర్శి పి.కిషోర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం నగరంలోని హనుమాన్‌నగర్, సుబ్బయ్య కాలనీ, శాంతి నగర్, తంగెళ్ళమూడి, శనివారపుపేట, బాలికిట్టిపేట, పడమర వీధి, గాంధీ నగరం, చోడిదిబ్బ, కొత్తపేట, పేవేలతూము సెంటర్, వత్తిబాద తదితర ప్రాంతాల్లో పార్టీ కార్యకర్తలు, నాయకులు సిపిఎం జెండాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకవర్గాలు పెట్టుబడిదారీ వ్యవస్థ శ్రామికుల శ్రమను దోచుకుని, వారికి తగిన గుర్తింపు ఇవ్వడంలేదన్నారు. 150 ఏళ్ల క్రితం వెట్టిచాకిరీ చేయలేమని, ఎనిమిది గంటల పని విధానం కావాలని శ్రామిక వర్గం గలమెత్తిందని గుర్తు చేశారు. అమెరికాలోని చికాగోనగరంలో మే ఒకటో తేదీన జరిగిన మహాప్రదర్శన సందర్భంగా అక్కడి పోలీసులు అతిదారుణంగా జరిపిన కాల్పుల్లో చనిపోయిన వారి, గాయపడ్డవారి రక్తం నుండి పుట్టిన జెండానే ఈ ఎర్రజెండా అని కొనియాడారు. ఆనాటి వారి త్యాగానికి గుర్తుగా నేడు మనం మేడే జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి.సోమయ్య, నగర నాయకులు వి.సాయిబాబు, బి.జగన్నాథరావు, గొట్టాపు రవి కిషోర్, కె.రామాంజనేయులు, వివిఎస్.ప్రసాద్, వైఎస్ కనకారావు, హైమావతి, అరుణ, చింతాడ వెంకటలక్ష్మి, సిహెచ్.రాజ్యలక్ష్మి, కంది విశ్వనాథం, జి.ఏసుబాబు టి.దుర్గ పాల్గొన్నారు.

స్థానిక పవరుపేటలోని సిపిఎం జిల్లా కార్యాలయం వద్ద సిపిఎం జెండాను ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి ఎగురవేశారు. పుచ్చలపల్లి సుందరయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.కిషోర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి.సోమయ్య, నగర నాయకులు వి.సాయిబాబు, బి.జగన్నాథరావు,,పి.గోపి, కోటేశ్వరరావు, జాన్‌డాబాబు, శారద, ప్రసాద్, రామాంజనేయులు, సుధకార్ పాల్గొన్నారు.

వర్షంలోనూ తెల్లవారుజాము నుంచే పతాకావిష్కరణలు

ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా ఏలూరులో సిఐటియు ఆధ్వర్యాన మేడే ర్యాలీ, సభ నిర్వహించారు. ఉదయం ఆరు గంటలకే కార్మికులు పని ప్రదేశాల్లో సిఐటియు పతాకాలను ఆవిష్కరించారు. జోరు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కొత్తూరు జ్యూట్ మిల్లు, భవన నిర్మాణ, ఆటో, హమాలీ, అంగన్వాడీ, ఆశ, మెడికల్ రిప్రజెంటేటివ్స్, ఆర్‌టిసి వివిధ తరగతుల కార్మికులందరూ సిఐటియు జెండాలను ఎగురవేశారు. అనంతరం పది గంటలకు ఆర్‌ఆర్ పేట పార్కు వద్ద నుండి సిఐటియు మేడే ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఆర్‌పేట పార్కు వద్ద నుండి రమామహల్ సెంటర్, గాంధీనగర్, పవర్ పేట రైల్వే స్టేషన్ మీదుగా సాగింది. అనంతరం పవర్ పేట సిఐటియు ఆఫీస్ వద్ద బహిరంగ సభ జరిగింది. ఈ సభకు సిఐటియు నగర అధ్యక్షులు బి.జగన్నాథరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రవి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.సోమయ్య, సిపిఎం ఏలూరు నగర కార్యదర్శి పి.కిషోర్, సిఐటియు నగర కార్యదర్శి వి.సాయిబాబు, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు కృష్ణారావు, ప్రసాద్, జి.రవికిషోర్, పి.వెంకటరమణ, ఎ.ఉషారాణి పాల్గొన్నారు.

ఐఎఫ్‌టియు ఆధ్వర్యాన : మేడే సందర్భంగా ఏలూరులో అరుణ పతాకాలు రెపరెపలాడాయి. ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాలను ఎర్రజెండాలు, తోరణాలు, ఫ్లెక్సీలతో అలంకరించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కార్మికులు తమ జెండా స్తూపాల వద్ద, కార్యాలయాల వద్ద, వివిధ సెంటర్లలో తోరణాలతో అలంకరించారు. ఏలూరు మార్కెట్ యార్డ్ వద్ద జెండా ఎగురవేశారు.

ఎపి ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో వట్లూరు స్టోర్స్ వద్ద మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్టోర్స్ ఆవరణలో యూనియన్ జెండాను యూనియన్ డిస్కం అధ్యక్షులు భూక్యా నాగేశ్వరరావు ఆవిష్కరించారు. అనంతరం యూనియన్ స్తూపానికి ఎపిఇపిడిసిఎల్ ఏలూరు సర్కిల్ ఎస్ఇ పి.సాల్మన్‌రాజు, ఏలూరు ఆపరేషన్ ఇఇ టి.శశిధర్, ఏలూరు ఆపరేషన్ సీనియర్ అకౌంటెంట్ కె.సత్యకిషోర్ పూలమాలలు వేసి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళా ఉద్యోగులను, కార్మికులను ఘనంగా సత్కరించారు.

సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవన్ వద్ద సిపిఐ పతాకాన్ని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.కృష్ణచైతన్య ఆవిష్కరించారు. సిపిఐ స్థూపానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ పూలమాల వేశారు. అనంతరం సిపిఐ కార్యాలయం నుండి ఆర్‌ఆర్ పేట మీదగా ఎన్‌టిఆర్ పార్క్ వరకూ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు.

పవర్‌పేట వాసు దేవాలయం ప్రాంతంలో మేదర్ల ఆధ్వర్యాన మేడే ఉత్సవ కమిటీ సభ్యులు కట్టా సత్యనారాయణ, గుడిపాటి నరసింహారావు, విజిఎం.కృష్ణారావు, ఎ.సత్యనారాయణ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కోలా కృష్ణారావు, విజిఎం.కృష్ణారావు, ఎ.సత్యనారాయణ పాల్గొన్నారు.

ఏలూరు టౌన్ : మున్సిపల్ కార్మికుల ఆధ్వర్యంలో ఏలూరు కార్పొరేషన్‌లోని వివిధ సర్కిళ్లలో మేడేను జోరు వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కార్యాలయం, తంగెళ్లమూడి, రైతు బజార్, మధులత సెంటర్, కండ్రికగూడెం, కొత్తపేట, చోడిదిబ్బ, ఆదివారపుపేట, వంగాయగూడెంలో మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో అరుణ పతాకాలను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు బి.సోమయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎ.జాన్‌బాబు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి వి.సాయిబాబు, సిఐటియు నగర అధ్యక్షులు బి.జగన్నాథరావు, సిఐటియు జిల్లా నాయకులు మావూరి శ్రీనివాస్, పి.శివకుమార్ పాల్గొన్నారు.

బిల్డింగ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో ఓవర్ బ్రిడ్జ్ సెంటర్, శనివారపుపేట, రమామహల్ సెంటర్, గడియారం స్తంభం సెంటర్, తంగెళ్లమూడి సెంటర్, పాండురంగ థియేటర్ సెంటర్ తదితర ప్రాంతాల్లో మేడే జెండాలను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో యూనియన్ జిల్లా అధ్యక్షులు యర్రా రాంబాబు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.సోమయ్య, సిఐటియు నగర అధ్యక్షులు బి.జగన్నాథరావు, సిఐటియు నాయకులు జె.గోపి జెండాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా కార్పెంటర్ వర్కర్ల ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు, ప్రజలకు మామిడి పండ్లను పంపిణీ చేశారు.

ఆటో డ్రైవర్లకు సమగ్ర సంక్షేమ బోర్డును సాధించుకునేందుకు మేడే స్ఫూర్తితో పోరాటానికి సిద్ధం కావాలని ఆటో డ్రైవర్ల యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బుద్ద నాగసూరి బాబు, జె.గోపి పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా నగరంలో వివిధ ఆటో స్టాండ్లలో సిఐటియు జెండాలు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన ఆటో ర్యాలీని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.సోమయ్య జెండా ఊపి ప్రారంభించారు. తీన్మార్ డప్పులతో ఆటోలకు ఎర్రజెండాలు కట్టుకొని పాత బస్టాండ్ నుండి కొత్త బస్టాండ్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ఆటో యూనియన్ నాయకులు చక్రాల అమర్‌కుమార్, జివి.రమేంద్రబాబు, ఎం.ఇసాక్, గణేష్, శివరామకృష్ణ, రాఘవ, నల్ల బాబినీడు, బొడ్డు వరప్రసాద్, నాని, మాత్రపు రమేష్ నాయకత్వం వహించారు.

ఏలూరు నగర పాలక సంస్థలో పనిచేస్తున్న క్లాప్ ఆటో డ్రైవర్లు సిఐటియు ఆధ్వర్యంలో మేడేను ఘనంగా నిర్వహించారు. స్థానిక వంగాయగూడెం వెహికల్ డిపో వద్ద క్లాప్ డ్రైవర్ల మేడే జెండా ఎగరవేశారు. సిఐటియు పతాకాన్ని జిల్లా ఉపాధ్యక్షులు బి.సోమయ్య ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.జాన్‌బాబు, ఆటో డ్రైవర్ల యూనియన్ జిల్లాప్రధాన కార్యదర్శి జె.గోపి పాల్గొన్నారు.

నూజివీడు రూరల్ : మేడే సందర్భంగా నూజివీడు పట్టణ, రూరల్ గ్రామాల్లో సిపిఎం, సిఐటియు నాయకులు అరుణ పతాకాన్ని ఎగురవేశారు. పట్టణంలోని ఐదు సెంటర్లలో సిపిఎం జెండాను, 15 సెంటర్లలో సిఐటియు జెండాలను ఎగురవేశారు. అనంతరం స్వీట్లు పంచారు. వర్షాన్ని కూడా లెక్కచేయకుండా ప్రధాన సెంటర్లలో కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి.రాజు, దుర్గారావు, శోభనాద్రి, నాగరాజు, మహేష్ భీమయ్య, జిలాని, ప్రభాకర్ పాల్గొన్నారు.అలాగే నూజివీడు పట్టణంలోని 15 సెంటర్లలో సిఐటియు, ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు అరుణ పతాకాలను ఎగురవేశారు. అనంతరం స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో వర్షాన్ని లెక్కచేయకుండా ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాజాబాబు, రజిని, గోవింద, రాజేష్, రాంబాబు, నాయుడు, నాగూరు, నాగు, కళ్యాణ్, కమల, నాగమణి, అన్నపూర్ణ పాల్గొన్నారు.

భీమడోలు: శ్రామికులను, వారి శ్రమను గౌరవించడం, గుర్తించడం ద్వారా సమాజం ప్రగతి పథంలో పయనిస్తుందని భీమడోలు ఎస్ఐ చావా సురేష్ అన్నారు. మే డే సందర్భంగా భీమడోలు జంక్షన్‌లో జరిగిన బహిరంగసభకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సిఐటియు మండల అధ్యక్షురాలు స్వర్ణకుమారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ శ్రమ లేకుండా సంపద పెరగదని, శ్రమజీవుల శ్రామికుల కష్టానికి తగిన ఫలితం వస్తేనే సమాజాభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు, నాయకులు సాల్మన్‌రాజు, మోహన్, న్యాయవాది రాజారావు, అనిల్, కెవిపిఎస్ మండల కన్వీనర్ టి.సుమన్‌బాబు పాల్గొన్నారు.

పూళ్ల, గుండుగొలను, తిరుమల పాల ఫ్యాక్టరీ, పాతూరు పౌరసరఫరాల సంస్థ గోదాములు, భీమడోలు జంక్షన్, కోకో కోలా ఫ్యాక్టరీల వద్ద సిఐటియు ఆధ్వర్యంలో బెండి శ్రీనివాసరావు, బి.రాజమణి, పి.రాఘవ, గడ్డి సూర్యారావు, ఆర్.లింగరాజు, డ్రైవర్స్ యూనియన్ నాయకులు రమేష్ అరుణ పతాకావిష్కరణలో పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం: మే డే సంబరాలను కార్మిక, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సిఐటియు ఆధ్వర్యంలో పి.సూర్యారావు అధ్యక్షతన సిఐటియు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు టౌన్ కార్యదర్శి షేక్ సుభాషిణి మాట్లాడారు. అలాగే మున్సిపల్ కార్మికులు, ఆటో, బిల్డింగ్, ఆర్‌టిసి వర్కర్ల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.

పాత మున్సిపల్ కార్యాలయం, మార్కెట్, మున్సిపల్, సిఐటియు, ఆర్‌డిఒ కార్యాలయాల వద్ద, బస్టాండ్ వద్ద, సిఐటియు జెండా ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు సుభాని, గోపి, సిహెచ్.మాణిక్యాలరావు, సత్తిబాబు, రేలంగి నాగరాజు, బాలరాజు, వేల్పుల రాజు పాల్గొన్నారు.

సత్కారాలను బహిష్కరించిన పారిశుధ్య కార్మికులు

ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేసిన మే డే సత్కారాలను పారిశుధ్య కార్మికులు బహిష్కరించారని సిఐటియు పట్టణ కార్యదర్శి ఎస్‌కె సుభాషిణి తెలిపారు. పారిశుధ్య కార్మికులు ఇద్దరికి మాత్రమే మున్సిపల్ అధికారులు మేడే సత్కారాలు ఏర్పాటు చేశారని తెలిపారు. దీంతో పారిశుధ్య కార్మికుల శ్రమను గుర్తించకుండా, సమస్యలు పరిష్కరించకుండా కేవలం మేడే రోజున శాలువాలతో ఇద్దరిని సత్కరించడం వల్ల పారిశుధ్య కార్మికులకు ఒరిగేదేమీ లేదని అసహనం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ భవానీప్రసాద్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించడమే వారికి నిజమైన సత్కారమన్నారు. కార్మికుల శ్రమను గుర్తించి కనీస వసతులు, వేతనాలు పెంపు కోసం ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని సుభాషిని కోరారు.

జంగారెడ్డిగూడెం : మేడే స్ఫూర్తితో కార్మిక, కర్షకులు చట్టాలను కాపాడుకావాలని సిపిఎం మండల కార్యదర్శి ఎం.జీవరత్నం అన్నారు. స్థానిక సిపిఎం కార్యాలయం వద్ద మేడే జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్‌కె.సుభాషిణి, పట్టణ కన్వీనర్ పి.సూర్యారావు పాల్గొన్నారు. ఎంపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు జి.సూర్య కిరణ్, ఎ.ప్రభాకర్‌రావు, వై.సీత, బి.రాంబాబు, పట్టణ కమిటీ నాయకులు వి.గోపి, సిహెచ్.మాణిక్యాలరావు, ఎస్‌కె.మాబు సుభాని, ఎ.రామచంద్రం పాల్గొన్నారు.


చింతలపూడిలో..

చింతలపూడి : కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను ప్రభుత్వాలు హరిస్తున్నాయని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎన్‌విడి.ప్రసాద్ అన్నారు. మండలంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం, సిటీ మెడికల్, సిఐటియు కార్యాలయం, ప్రభుత్వాసుపత్రి, ఫైర్‌స్టేషన్ సెంటర్, ఆటోస్టాండ్, అంగన్‌వాడీ కార్యాలయం, గోద్రేజ్ ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ వద్ద సిఐటియు జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌విఎస్.నారాయణ, మండల అధ్యక్షులు నత్తా వెంకటేశ్వరావు, జప్రుల్లా, భవన నిర్మాణ కార్మిక సంఘం, ఆశా వర్కర్స్ యూనియన్, అంగన్‌వాడీ వర్కర్స్, ఆటో యూనియన్, యునైటెడ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కైకలూరు : మేడే సందర్భంగా కైకలూరు వీధుల్లో సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో పలు కార్మిక సంఘాలు అరుణ పతాకాలను ఎగురవేశారు. శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు, ఎంఎల్‌సి జయమంగళ వెంకటరమణ పలువురు నాయకులు కార్మికులతో కలిసి ర్యాలీ చేశారు. తాపీ వర్కర్స్ యూనియన్, శ్రీశ్యామల ముఠా వర్కర్స్ యూనియన్, ఆటో, ఎలక్ట్రికల్, ఆశ , అంగన్వాడీ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ కార్మిక సోదరులు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించడానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కురేళ్ల లాజరు, నాగిరెడ్డి కొండ, త్రిమూర్తులు, ఎంపిపి వెంకట కృష్ణ మోహన్, సర్పంచి దానం మేరి నవరత్నకుమారి పాల్గొన్నారు.

ప్రభుత్వ తప్పిదాలకు అన్నదాత బలి..!

రెండు లక్షల మెట్రిక్ టన్నులకుపైగా ధాన్యం కల్లాల్లోనే
వర్షాలకు తడిసి ముద్దయిన పంట
కన్నీరుమున్నీరవుతున్న రైతులు
లారీలు, సంచులు అందించకపోవడమే లోపం
లక్ష్యానికి మించి ధాన్యం కొనొద్దంటూ కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు
మొక్కజొన్న రైతుల పరిస్థితీ అదే


ఉంగుటూరులో వర్షం నుంచి ధాన్యం రాశులను కాపాడుకుంటున్న రైతులు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ తప్పిదాలకు అన్నదాత బలిపశువుగా మారాడు. సకాలంలో లారీలు, సంచులు అందించకపోవడంతో సోమవారం తెల్లవారుజామున ముంచెత్తిన వర్షానికి కళ్లాల్లోని పంటంతా తడిసి ముద్దయింది. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం వ్యవహరించిన తీరే దీనికి కారణమంటూ రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. మాసూళ్లు చేసి వారం, పదిరోజులు గడుస్తున్నా లారీలు లేక పంటంతా కళ్లాల్లోనే ఉండిపోయింది. సరిపడా లారీలు సకాలంలో పంపాల్సిన అధికారులు అది వదిలేసి మాటలతో కాలక్షేపం చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా పౌరసరఫరాల శాఖాధికారులు వ్యవహరించిన తీరు కారణంగానే పండిన పంట తడిసిపోయిందని రైతులు గగ్గోలు పెడుతున్నారు. బస్తాల్లో పట్టిన ధాన్యం సైతం వర్షానికి తడిచిపోయింది. సరిపడా లారీలు రావడం లేదంటూ రైతులు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నా లారీలు పంపుతున్నామంటూ అధికారులు వట్టి కబుర్లు చెబుతూ కాలక్షేపం చేస్తున్నారు. టార్గెట్‌లు పూర్తయిన చోట ఇంకా రైతుల వద్ద ధాన్యం ఉండిపోయింది. టార్గెట్ పెంచాలని కిందిస్థాయి అధికారులు పదేపదే చెబుతున్నా పట్టించుకోని పరిస్థితి ఉంది. సకాలంలో లారీలు, సంచులు ఏర్పాటు చేసి ఉంటే ఇప్పటికే 75 శాతానికిపైగా ధాన్యం కొనుగోలు జరిగి ఉండేది. ప్రభుత్వం వ్యవహరించిన తీరు కారణంగా ఇప్పటికే దాదాపు 50 శాతం పంట కళ్లాల్లోనే ఉండిపోయింది. ఇప్పటికే నానా ఇబ్బందులు పడి రైతులు ధాన్యం ఆరబెట్టారు. వర్షానికి తడవడంతో మళ్లీ ఆరబెట్టాల్సిన దుస్థితి ఏర్పడింది. పొలాల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో ధాన్యం ఆరబెట్టుకునేందుకు వీల్లేని పరిస్థితి నెలకొంది. రైతుల కష్టాలకు ప్రభుత్వం, జిల్లా పౌరసరఫరాల శాఖాధికారుల తప్పిదాలే కారణమనే అభిప్రాయం రైతుల్లో పెద్దఎత్తున విన్పిస్తోంది.

టార్గెట్‌కు మించి ధాన్యం కొనొద్దంటూ హుకుం

రెండు జిల్లాల్లోనూ టార్గెట్‌కు మించి ధాన్యం కొనుగోలు చేయొద్దంటూ కిందిస్థాయి అధికారులకు కచ్చితమైన ఆదేశాలు అందాయి. పండిన పంటలో 60 శాతం మాత్రమే టార్గెట్‌గా నిర్ణయించారు. ఏలూరులో 79 వేల ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారు. 3.90 లక్షల మెట్రిక్ టన్నుల పంట దిగుబడి వస్తుందని అంచనా వేశారు. ప్రతి గింజా కొనుగోలు చేస్తామంటూ ఒకపక్క బీరాలు పలుకుతున్న ప్రభుత్వం మరోపక్క రెండు లక్షల టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేయాలని మండలస్థాయి అధికారులకు ఆదేశాలిచ్చింది. పలు రైతుభరోసా కేంద్రాల్లో ఇచ్చిన టార్గెట్ పూర్తవడంతో సంచులు ఇవ్వని పరిస్థితి నెలకొంది. కొవ్వలి, భీమడోలు, గుండుగొలను, పూళ్ల, నారాయణపురం వంటి పలుచోట్ల ఇదే పరిస్థితి నెలకొంది. పశ్చిమలో 9.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేయగా 6.47 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేయాలని టార్గెట్‌గా నిర్ణయించారు. ఇప్పటికే చాలా రైతుభరోసా కేంద్రాల్లో ప్రభుత్వం ఇచ్చిన టార్గెట్ పూర్తవడంతో రైతులకు సంచులు లేవని చెబుతున్నారు. దీంతో రైతులకు ఏం చేయాలో అర్థం కావడం లేదు. ప్రతి గింజా కొనుగోలు చేస్తామన్న ప్రభుత్వం ఈ విధంగా వ్యవహరించడంపై రైతుల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. నిర్దేశించిన టార్గెట్‌కు మించి ధాన్యం కొనుగోలు చేయడం కుదరదని, మిగిలిన ధాన్యం రైతులు బహిరంగ మార్కెట్లో అమ్ముకునేలా చేయాలంటూ కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు అందుతున్నాయి. బహిరంగ మార్కెట్లో 75 కిలోల బస్తాకు రూ.1450 మించి ఇవ్వడం లేదు. దీంతో రైతు బస్తాకు రూ.80 వరకూ నష్టపోతున్నాడు. రైతులకు మద్దతు ధర దక్కేలా చేస్తున్నట్లు చెబుతున్న ప్రభుత్వం దీన్ని ఏవిధంగా సమర్థించుకుంటుందో అర్థం కావడం లేదు. ప్రతి గింజనూ కొనుగోలు చేసేలా ప్రభుత్వం వెంటనే ఆదేశాలు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా ప్రభుత్వం చేసిన తప్పిదానికి వేలాది ఎకరాల్లో మొక్కజొన్న పంట సైతం తడిసి ముద్దయింది.

గోనె సంచులు ఇవ్వాలని రైతుల ఆందోళన

ప్రజాశక్తి - ఉంగుటూరు

మండలంలోని కైకరం రైతులకు సరిపడా గోనె సంచుల ఇవ్వాలని కోరుతూ సొసైటీ గోదాము వద్ద సోమవారం ఆందోళన చేపట్టారు. వాతావరణం అనుకూలంగా లేకున్నా సంచులు ఇవ్వరా అంటూ సిబ్బందిపై గొడవకు దిగారు. కైకరం ఆయకట్టులో పండిన ధాన్యానికి 3.50 లక్షల సంచులు కావాల్సి ఉందని, ఇందులో సివిల్ సప్లయిస్ 65 శాతం మాత్రమే సంచులు ఇస్తామంటోందని, ఆ లెక్కన చూసుకున్నా 2,20,200 సంచులు కావాల్సి ఉందన్నారు. ఇంత వరకూ 1,50,000 సంచులే ఇచ్చారని తెలిపారు. వర్షాల కారణంగా ధాన్యం రాసుల చుట్టూ వర్షం నీరు చేరడంతో ఒక్కసారిగా రైతులంతా సంచుల కోసం ఎగబడటంతో గందరగోళం ఏర్పడిందని, సిబ్బంది సంచులు ఇవ్వడంలో సీరియల్ ప్రకారం ఇవ్వకుండా సిఫార్సులున్నవారికే ఇచ్చారంటూ పలువురు రైతులు ఆరోపించారు. విషయం తెలుసుకున్న డిప్యూటీ తహశీల్దారు పోతురాజు, ఆర్ఐ సత్యనారాయణ, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని ఆరాతీశారు. రైతులతో మాట్లాడి ఆందోళన విరమించాలని కోరారు. సోమవారం సాయంత్రానికి సంచులు వస్తున్నాయని అందరికీ ఇస్తామని రెవెన్యూ అధికారులు చెప్పారు.

సమస్యలు పరిష్కరించండి

కమిషనర్‌కు మున్సిపల్ కార్మికుల వినతి

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ఎఐటియుసి, సిఐటియు ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య డిమాండ్ చేశారు. గురువారం నగరపంచాయతీ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ భవానీప్రసాద్‌ను కలిసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతిని అందించారు. ఈ సందర్భంగా కృష్ణచైతన్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు యూనిఫారాలు, చెప్పులు, కొబ్బరి నూనె, గ్లౌజులులు, మాస్కులు, శానిటైజర్‌లు అందజేయాలన్నారు. మున్సిపాలిటీ జనాభా ప్రకారం కార్మికులను నియమించాలని, రిటైర్డ్ అయిన, మరణించిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ప్రతినెలా ఒకటో తేదీన జీతాలతో పాటు హెల్త్ అలవెన్సు, ఇఎస్ఐ కార్డుల్లో కుటుంబ సభ్యులను చేర్చాలని కోరారు. రిటైర్డ్ కార్మికుల పిఎఫ్‌ను క్లియర్ చేయాలని, ఇతర డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. ఈనెల పదో తేదీలోగా తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో దశలవారీ ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జెవి.రమణరాజు, సిపిఎం పట్టణ కన్వీనర్ పి.సూర్యారావు, స్థానిక మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) అధ్యక్ష కార్యదర్శులు కొత్తూరి నాగేశ్వరరావు, కె.విఘ్నేష్, సిఐటియు నేతలు బర్రె బాలరాజు, గొన్నూరి లక్ష్మణరావు, స్థానిక పబ్లిక్ హెల్త్ వర్కర్లు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

అంటువ్యాధుల నియంత్రణలో ఆరోగ్య సిబ్బంది సేవలు కీలకం

ఏలూరు టౌన్: అంటు వ్యాధుల నియంత్రణలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని, ముఖ్యంగా దోమలు సమాజానికి చాలా హానికరమని అసిస్టెంట్ మలేరియా నియంత్రణ అధికారి గోవిందరావు సూచించారు. స్థానిక ఏలూరు అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం టైటాస్ నగర్, పవర్‌పేటలో జరుగుతున్న ఆశా డే కార్యక్రమంలో గోవిందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ప్రజలకు వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా ఈ నెలలో వడదెబ్బ తగలకుండా తగుసూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. ముఖ్యంగా చిన్నారులు, గర్భిణులు, వృద్ధులు వడదెబ్బబారిన పడే అవకాశం ఉందని, వారికి ఆరోగ్య సూత్రాలు చెప్పాలని సూచించారు.

వీడని వర్షం

పంటలు తడిసి రైతులు లబోదిబో - అన్నదాత పరిస్థితి మరింత దారుణం

ప్రజాశక్తి - విలేకరులు

వర్షాలు రైతులను వెంటాడుతున్నాయి. ఆదివారం రాత్రి నుంచి సోమవారం మధ్యాహ్నం వరకూ జిల్లాలో విస్తారంగా వర్షాలు కురిశాయి. పలుచోట్ల భారీవర్షం కురిసింది. దీంతో చేతికొచ్చిన వరి, మొక్కజొన్న, వేరుశనగ పంటలకు తీవ్రనష్టం వాటిల్లింది. మాసూళ్లు పూర్తయిన ధాన్యపు రాశులు తడిసిపోయి రైతులు లబోదిబోమంటున్నారు. పలుచోట్ల ధాన్యం తడిసి మొలకలు వస్తున్నాయి.


ఉంగుటూరులో తడిసిన ధాన్యం రాశులు

భీమడోలు: ఆదివారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షాలు రైతులను నట్టేట ముంచాయి. రవాణాకు సిద్ధం చేసిన ధాన్యంతో పాటు, అమ్మకానికి సిద్ధం చేసిన ధాన్యం సైతం తడిసిపోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. సోమవారం ఉదయానికి మండలంలో 15.40 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. వ్యవసాయ అధికారులు ప్రాథమిక అంచనాల మేరకు రాత్రి కురిసిన వానలకు 2500 టన్నుల వరకఊ రవాణాకు సిద్ధం చేసిన ధాన్యం తడిసినట్లు అంచనావేశారు. రైతులు ధాన్యాన్ని కాపాడుకునేందుకు టార్పాలిన్లు, బరకాల కోసం పరుగులు తీస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని సైతం కొనేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ఉంగుటూరు : సోమవారం తెల్లవారు జాము నుంచి మండలంలో కుండపోత వర్షం కురిసింది. ధాన్యం రాశులు తడిసిపోయాయి. అనేక గ్రామాల్లో కల్లాల్లో ఉన్న ధాన్యం రాశుల చుట్టూ నీరు చేరింది. వాటి చుట్టూ రైతులు గాడిలాంటివి ఏర్పాటు చేసుకుంటూ.. నీటిని తోడుకుండా నానా అవస్థలు పడ్డారు. సుమారు 30 ఎకరాల్లో ధాన్యం తడిసినట్లు ప్రాథమిక అంచనా వేశామని వ్యవసాయాధికారులు వెల్లడించారు.

జీలుగుమిల్లి: మండలవ్యాప్తంగా సోమవారం తెల్లవారుజాము నుంచి మధ్యాహ్నం వరకూ ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురిసింది. దీంతో రహదారులన్నీ జలమయమయ్యాయి. పలు చోట్ల చేతికి వచ్చిన వరి, మొక్కజొన్న, వేరుశనగ పలు పంటలు తడిసిపోయాయి. మరో రెండురోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలపడంతో పంటలను కాపాడుకునేందుకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

మండవల్లి: మండలంలో సోమవారం తెల్లవారుజామున ఉరుములు, మెరుపులతో భారీ వర్షంకురిసింది. దీంతో మండలంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. మండవల్లిలో బిసి, ఎస్‌సి కాలనీలతో పాటు దళితవాడ, ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే రహదారులు పూర్తిగా జలమయమయ్యాయి. మురుగనీరు, వర్షపు నీరు ఏకమై రోడ్లపైకి చేరడంతో ప్రజలు అవస్థలు పడ్డారు. మరో మూడురోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతుండటంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. మురుగునీటితో దోమలు వ్యాప్తిచెంది వ్యాధులు ప్రబలకుండా మురుగునీటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ముదినేపల్లి : ముదినేపల్లిలో మూడు రోజులుగా తరచూ వర్షం కురుస్తూనే ఉంది. పలుచోట్ల డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షపునీటితో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సోమవారం తెల్లవారుజాము నుంచి ఉరుములు, మెరుపులు, భీకర గాలులతో వర్షం పడింది. సుమారు ఐదు గంటల పాటు కురిసిన వర్షం ముదినేపల్లిని ముంచెత్తింది. రోడ్లపై మోకాళ్లలోతు నీరు చేరింది. మండలంలోని పెయ్యేరులోని లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ఇళ్లల్లోకి వర్షపునీరు చేరింది.

తడిసిన ధాన్యం ప్రభుత్వమే కొనాలి

ప్రజాశక్తి - దెందులూరు

అకాల వర్షాలకు తడిసిన ధాన్యం మొలకలు వస్తున్నాయని, వెంటనే కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం కొవ్వలిలో రైతు సంఘం నాయకులు పర్యటించి వర్షాలకు తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరుదలకు వచ్చిన ధాన్యాన్ని సైతం సకాలంలో కొనుగోలు చేయకపోవడం వల్ల కల్లాల్లో ఉన్న ధాన్యం తడిసిపోయి రైతులు నష్టపోయారని చెప్పారు. సంచులు ఇవ్వండి రవాణాకు లారీలు ఏర్పాటు చేయండి అంటూ అన్నదాతలు మొరపెట్టుకుంటున్నప్పటికీ అధికారులు సకాలంలో స్పందించకపోవడం వల్ల ధాన్యం తడిసిపోయిందన్నారు. ఇందుకు ప్రభుత్వమే బాధ్యత వహించి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తడిసిన ధాన్యం చాలా చోట్ల మొలకలు వస్తుందని ఆలస్యం చేయకుండా వెంటనే మిల్లులు తరలించే ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

అలాగే ఏలూరు రూరల్ మండలం మల్కాపురంలో తడిసిన ధాన్యాన్ని రైతు సంఘం నాయకులు పరిశీలించారు. కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని మిల్లులకు తరలించి రైతులను ఆదుకోవాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ వర్షాలకు ధాన్యం తడిసిపోవడానికి ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యమే కారణమని విమర్శించారు. ఆరుదలకు వచ్చిన ధాన్యం పట్టుబడులకు గోనె సంచులు ఇవ్వకుండా, తగిన రవాణా వాహనాలు ఏర్పాటు చేయకుండా కొనుగోలు ఆలస్యం చేయడం వల్లే కల్లాల్లో ధాన్యం తడిసి రైతులు నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు సరిపడా గోనె సంచులు, రవాణాకు కావాల్సిన వాహనాలు ఏర్పాటు చేయాలన్నారు. నష్టపోయిన రైతులను ఆదుకోకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వి.పాపారావు, ఎస్.వెంకట్రావు, రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల స్టడీ టూర్

ప్రజాశక్తి - ఉంగుటూరు

నారాయణపురం శ్రీ అరవింద శతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్ విద్యార్థులు విజ్ఞాన పర్యటన నిమిత్తం విజయవాడలోని పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ స్వయం ప్రతిపత్తి కళాశాలను సోమవారం దర్శించారు. సైన్స్ గ్రూపులకు చెందిన గణిత, భౌతిక శాస్త్రం, రసాయన, వృక్షశాస్త్రం జీవశాస్త్రాలను అభ్యసించే 25 మంది విద్యార్థులు ఆట్కూరు కళాశాలను సందర్శించి అనేక విజ్ఞాన పరమైన అంశాలను శాస్త్రీయంగా అధ్యయనం చేశారు. గణిత శాస్త్ర విభాగాల అధ్యాపకులు డాక్టర్ పి.బాబూరావు, హెప్సిబా, బి.వెంకటేశ్వరరెడ్డి, షేక్ ఆయిషా అధ్యాపకుల పర్యవేక్షణలో విజ్ఞాన పర్యటన విజయవంతంగా పూర్తయిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టికె.విశ్వేశ్వరరావు తెలిపారు.

మురుగునీరు తరలించేందుకు చర్యలు

ప్రజాశక్తి - భీమడోలు

గత రాత్రి నుంచి కురుస్తున్న వానలతో పోలసానిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో లోతట్టు ప్రాంతాల్లో నిలువ ఉండిపోయిన మురికి నీటిని తరలించేందుకు గ్రామపంచాయతీ సోమవారం ఉదయం నుంచి చేపట్టిన చర్యలు ఫలితాలను ఇచ్చాయని గ్రామపంచాయతీ యాజమాన్యం పేర్కొంది. ఎగువ ప్రాంతమైన ద్వారకాతిరుమల నుంచి వాగుల ద్వారా వచ్చే వర్షపు నీటికి తోడు పోలవరం కాలువ దిగువ ప్రాంతాల నుంచి వచ్చే నీరు జత కలుస్తున్నాయి. పోలసానిపల్లి తర్వాత ముందుకు వెళ్లే మురుగునీటి పారుదల వ్యవస్థ సక్రమంగా లేని కారణంగా గ్రామంలోని లోతట్టు ప్రాంతాలు తరచూ ముంపునకు గురవుతున్నాయి. మురుగు నీరు తరలి వెళ్లేందుకు ఏర్పాటు చేసిన తూరలు మురుగునీటి ప్రవాహం కన్నా ఎత్తుగా ఉండటంతో నీరు వెళ్లే అవకాశం లేక ముంపు సమస్య పరిష్కారం కాలేదు. పరిస్థితి గమనించిన గ్రామ సర్పంచి షేక్ రహీమా బేగం హసీన యుద్ధ ప్రాతిపదికన మురుగునీటి పారుదల వ్యవస్థ కన్నా ఎత్తులో ఉన్న తూరలను నీటి ప్రవాహం సక్రమంగా వెళ్లేందుకు వీలుగా తిరిగి అమర్చి కార్యక్రమాన్ని చేపట్టారు.

పాడి రైతులకు బోనస్

ప్రజాశక్తి - చాట్రాయి

మండలంలోని జనార్ధనవరం గ్రామంలో ప్రభుత్వ పాల కేంద్రంలో పాలు పోస్తున్న రైతులకు సోమవారం బోనస్ పంపిణీ చేశారు. పాల కేంద్రంలో పాలు పోస్తున్న రైతులకు ప్రభుత్వం ఇస్తున్న అసలు ధరతో పాటు రైతుల ఇబ్బందులను గమనించి అదనంగా ప్రతి రైతుకు బోనసును ఇచ్చారు. జనార్ధనవరం గ్రామంలో 60 మంది పాల రైతులకు రూ.80 వేల బోనస్ గ్రామ పాల సంఘం అధ్యక్షుడు కలకొండ చిన్నయ్యరావు సోమవారం రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల సేకరణ సభ్యులు కంచర్ల రామస్వామి, రైతులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - చింతలపూడి

గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు వైసిపి ప్రభుత్వంలో అందుతున్నాయని ఎంఎల్ఎ ఎలీజా అన్నారు. మండలంలోని రేచర్ల గ్రామంలో సోమవారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ ఎలీజా మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి శివరామకృష్ణ, మిర్యాల దిలీప్, వెంపళ్ళప్ప పాల్గొన్నారు.

ఆక్వా చెరువుల తవ్వకాలకు అనుమతులివ్వొద్దని వినతి

ప్రజాశక్తి - ముదినేపల్లి

తమ నివాసాలను ఆనుకుని బడాబాబులు తవ్వే ఆక్వా చెరువుల తవ్వకాలకు అనుమతులు ఇవ్వొద్దని కోరుతూ మండలంలోని గురజ గ్రామస్తులు జిల్లాస్థాయి స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సోమవారం జిల్లాస్థాయి స్పందన కార్యక్రమం నియోజకవర్గ కేంద్రమైన కైకలూరులోని సిఎన్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని గురజ మఠం సమీపంలోని నివాసితులు కలెక్టర్‌ను కలిసి ఆక్వా చెరువుల తవ్వకాలకు అనుమతులు ఇవ్వరాదంటూ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా గురజ గ్రామస్తులు ఆరట్ల శివనాగరాజుతో పాటు పలువురు మాట్లాడుతూ సుమారు 20 ఎకరాల్లో చెరువులు తవ్వేందుకు బడాబాబులు సిద్ధపడుతున్నారన్నారు. గతంలో ఇలాంటి సంఘటనలు గ్రామంలో జరిగి పలువురు పిల్లలు మృతి చెందిన ఘటనలు ఉన్నాయన్నారు. తాము అందరం పిల్లలను ఇంటివద్ద వదిలి రోజువారీ కూలీ పనులు చేసుకునేవారమన్నారు. అంతేకాకుండా చెరువుల తవ్వకాలు వల్ల దోమలు, చెరువుల్లో కొట్టిన మందులకు, ఎరువులకు, దుర్వాసన ఏర్పడి అనారోగ్యంతో తాము హాస్పిటల్ పాలయ్యే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్లను ఆనుకుని చెరువులు తవ్వితే వంద కుటుంబాలకు నీటి సౌకర్యం, ఉపాధి లేక వలస పోవాల్సి వస్తోందని వాపోయారు. ఇళ్ల పక్కన గల భూములను చెరువులుగా తవ్వితే తమ పిల్లలు ఆడుకుంటూ చెరువుల్లో పడిపోయే ప్రమాదం ఉందన్నారు. తమ ఇళ్లను ఆనుకొని చెరువులు తవ్వేందుకు సిద్ధమైన ఆక్వా చెరువుల తవ్వకాలకు అనుమతులు ఇవ్వకుండా తమ ఆరోగ్యాలను, తమ పిల్లల ప్రాణాలను కాపాడాలని జిల్లా కలెక్టర్‌ను కోరుతున్నారు.

ఫ్లెక్సీలను తొలగించాలని..

మండవల్లి :రహదారి ప్రమాదాలను నివారించే విధంగా రహదారి వెంబడి ఉన్న ఫ్లెక్సీలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక సభ్యులు ఎల్ఎస్.భాస్కరరావు జిల్లా కలెక్టర్ ప్రసన్నవెంకటేష్‌ను కోరారు. ఈ మేరకు లోకముడులోని సిఎన్ఆర్ గార్డెన్‌లో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో అర్జీ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్, సంక్రాంతి పండుగలను పురస్కరించుకుని రహదారుల వెంబడి ఫ్లెక్సీలు, బ్యానర్లు, హోర్డింగ్లను మితిమీరి ఏర్పాటు చేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, వ్యాపారుల ఫ్లెక్సీలను ఏర్పాటుచేసి నెలలు గడుస్తున్నా వాటిని తొలగించడం లేదని వివరించామన్నారు. ఫ్లెక్సీలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ సానుకూలంగా స్పందించారని, చర్యలు తీసుకునేలా ఆదేశిస్తానని తెలిపారని చెప్పారు.

అకాల వర్షాలకు మొక్కజొన్న రైతు కుదేలు

ప్రజాశక్తి - చాట్రాయి

అకాల వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కల్లాల్లో ఆరబోసిన మొక్కజొన్న పొట్టలు పూర్తిగా తడిచి ముద్దవుతున్నాయి. దీంతో కొనుగోలుదారులు రోజురోజుకు కొనుగోలు ధరలను తగ్గిస్తున్నారు. దిక్కుతోచని స్థితిలో మండలంలోని చనుబండ, నరసింహారావుపాలెం, బూరుగుగూడెం గ్రామాల్లోని రైతులు పెట్టుబడులైనా వస్తే చాలు అని వచ్చిన ధరకే అమ్ముకుంటున్నారు. పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వమే ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

నేరాలు - ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృత్యువాత

ప్రజాశక్తి - దెందులూరు

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని గోపన్నపాలెం సెంటర్‌లో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. దెందులూరు ఎస్ఐ ఇజ్జాపు వీర్రాజు తెలిపిన వివరాల ప్రకారం... పెదవేగి మండలం లక్ష్మీపురం ఎంఆర్‌సి కాలనీకి చెందిన కోరం సుమంత్(26) ఏలూరు నుంచి ద్విచక్రవాహనంపై ఇంటికి బయలుదేరాడు. ఈ క్రమంలో గోపన్నపాలెం సెంటర్ వచ్చేసరికి అతడిని వ్యాన్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సుమంత్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని డ్రైవర్‌ని అదుపులోకి తీసుకున్నారు. సుమంత్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు ఆసుపత్రికి తరలించారు.

గుర్తు తెలీని వ్యక్తి....

దెందులూరు : రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలీని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని ముప్పవరం గ్రామ హైవే నాగహనుమాన్ ఫ్యాక్టరీ సమీపంలో చోటు చేసుకుంది. దెందులూరు ఎస్ఐ ఇజ్జాపు వీర్రాజు తెలిపిన వివరాల ప్రకారం... రోడ్డుపై వెళ్తున్న గుర్తు తెలీని వ్యక్తిని కారు ఢీకొనడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. చనిపోయిన వ్యక్తి ఆకుపచ్చ గళ్ల టవల్ కట్టుకొని, బ్లూ కలర్ షర్ట్ వేసుకొని ఉన్నాడని తెలిపారు. మృతునికి సుమారు 55 ఏళ్ల వయస్సు ఉంటుందని చెప్పారు. మృతుని వివరాలు తెలిసినవారు ఎస్ఐ వీర్రాజు 9440796654కు సమాచారం అందించాలని తెలిపారు. కారు డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

ఉంగుటూరు :జాతీయ రహదారి ఉంగుటూరు - నారాయణపురం మధ్య ఏలూరు కాలువ గట్టుపై రేకుల షెడ్డులో గుర్తు తెలీని వ్యక్తి (45) మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉందని ఎస్ఐ స్వామి చెప్పారు. పోలీసులు అనుమానాస్పద కేసుగా నమోదు చేశారు.

ప్రజాశక్తి ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814


టి.నరసాపురంలో...


ముదినేపల్లిలో...



ఉంగుటూరులో...


బుట్టాయగూడెంలో...

వాడవాడలా ఎర్రజెండా రెపరెపలు


చాట్రాయిలో....


దెందులూరులో...


ద్వారకాతిరుమలలో..


జీలుగుమిల్లిలో...

మేడే వేడుకలను జిల్లా వ్యాప్తంగా సిపిఎం, సిఐటియు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్మికుల హక్కులను, చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై మేడే స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

ప్రజాశక్తి - ఉంగుటూరు

నారాయణపురంలో పలువురు తాపీ కూలీలను సర్పంచి దిడ్ల అలకనంద, పంచాయతీ పాలకవర్గ సభ్యులు సత్కరించారు. చేబ్రోలులో సిఐటియు కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించారు. సీరా అప్పారావు, కొక్కిరపాటి వెంకట్రావు పాల్గొన్నారు. ఉంగుటూరు, వెల్లమిల్లి, కైకరం పలు గ్రామాల్లో మేడే వేడుకలు నిర్వహించారు.


ఆగిరిపల్లిలో...

ఆగిరిపల్లి : మండల కేంద్రమైన ఆగిరిపల్లితో సహా పలు పలు గ్రామాలల్లో సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆగిరిపల్లి పురవీధులల్లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆగిరిపల్లి మెయిన్ సెంటర్ వద్ద ఉన్న అమర వీరుల స్థూపం వద్ద సత్తు కోటేశ్వరరావు, బండి కోటయ్య, ఆగిరిపల్లి సుందరయ్య నిలయంలో నైనవరపు ఉలక్కయ్య, సెంటర్‌లో జహాంగీర్‌భాషా, కుశలవ కంపెనీ వద్ద రాధదుర్గ, గొల్లగూడెం సెంటర్‌లో రామకృష్ణ,అ ంబేద్కర్ కాలనీలో కె.రాజు, సుందరయ్య నగర్‌లో ఎం.కోటేశ్వరరావు, ఈదుల గూడెంలో స్టాలిన్, కలటూరులో జోజి, కొమ్మూరులో జి.పాపా రావు జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.చంటి, కెవికె.ప్రసాద్, ఎం.నరేష్, రవీంద్ర, స్వామియేలు పాల్గొన్నారు.

టి.నరసాపురం : మండలంలోని అల్లూరి సీతారామరాజునగర్, రామమ్మగూడెం, అబ్బిల్లాపురం, సాలి గూడెం, మక్కినవారిగూడెం గ్రామాలో సిపిఎం జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తుమ్మల సత్యనారాయణ, మండల కమిటీ సభ్యులు అను మాలు మురళి, మడకం సుధారాణి, పూసం చిన్న సూర్యారావు, మడకం కుమారి, సరియం దుర్గమ్మ పాల్గొన్నారు.

ద్వారకాతిరుమల : శ్రీ ద్వారకా శ్రీనివాస భవన్ నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిఐటియు స్థూపం వద్ద జెండా ఎగురవేసి నినాదాలు చేశారు. ప్రెసిడెంట్ బండారు శివాజీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాస్కర్‌రావు, వీర్రాజు, నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ నాగరాజు, సిఐటియు జిల్లా సభ్యులు ఆది కృష్ణ, దాసరి శ్రీనివాసరావు, సూరా గోపి, బొంతు సింహాచలం, మునీశ్వరరావు పాల్గొన్నారు.


కొయ్యలగూడెంలో...

మండవల్లి : స్థానిక సెంటర్‌లో కార్మికుల జెండాను బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు రాము ఎగురవేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు చెల్లమ్మ, ఉమాదేవి, జయలక్ష్మి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

ముదినేపల్లి : స్థానిక గురజ రోడ్డు సెంటర్ వద్ద, మండలంలోని సింగరాయపాలెం సెంటర్‌లో మేడే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.లెనిన్ మాట్లాడారు. అనంతరం రెండు సెంటర్లలో జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆటోవర్కర్సు యూనియన్ ప్రెసిడెంట్ సుబ్బారావు అంగన్‌వాడీ, ఆశావర్క ర్లు జ్యోతి, కమల పద్మ, ఆటో కార్మిక సంఘం నాయకులు, కెవి పిఎస్ నాయకులు దాకరపు నాగేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చిన్నం మాధవ పాల్గొన్నారు.

కొయ్యలగూడెం : సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, ప్రజాసంఘం ఆధ్వర్యంలో కొయ్యలగూడెం సిఐటియు కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు శుక్ల బోయిన రాంబాబు జెండా ఆవిష్కరించి మాట్లాడారు. సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా కార్యదర్శి కెవి.సత్యనారాయణ మాట్లా డారు. చేపలపేటలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి జనా జగ్గారావు ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు.

పలు రంగాల కార్మికులు జెండాలు ఎగురవేశారు.

పెదవేగి : సిఐటియు, వ్యవసాయ కార్మిక సం ఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ అనంతరం సభలు నిర్వ హించారు. ఈ సభలో ఎ.శ్యామలారాణి మాట్లాడారు. ఈ కార్య క్రమంలో సిఐటియు పెదవేగి మండల కార్యదర్శి పి.ప్ర సాద్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు అప్పల స్వామి, బిల్డింగ్ రంగం నాయకులు ఎం.శ్రీనివాస్, నాగరాజు, రమేష్, పంచాయతీ కార్మికులు, ఆశావర్కర్స్ యూనియన్ బి.రోజా, మార్కెట్ యార్డ్ హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

ముసునూరు : మండలంలోని 16 గ్రామాల్లో సోమవారం మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి పిల్లి మురళి ఆధ్వర్యంలో జెండా వందనం చేసి పుచ్చలపల్లి సుందరయ్య వంటి మహనీయులకు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు గంగుల సత్యం, శ్రీను, పోటు శ్రీను, కంచర్ల శ్రీను, కంచర్ల దుర్గారావు పాల్గొన్నారు.

చాట్రాయి : సిఐటియు మండల కార్యదర్శి కొలికిపోగు భాస్కరరావు ఆధ్వర్యంలో చాట్రాయిలోని తాపీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జనార్ధనవరం, ఆరుగొలనుపేట, గ్రామాల్లో తాపీ వర్కర్స్ యూనియన్ ఏకశిరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చనుబండలో, ఎలక్ట్రికల్ యూనియన్ తీర్థాల అద్భుతరావు ఆధ్వర్యంలో పోలవరంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు చాగంటి రాజారావు ఆధ్వర్యంలో చిన్నంపేటలో, కుల వివక్షత వ్యతిరేక పోరాట కమిటీ సంఘం మండల కార్యదర్శి కొమ్ము ఆనందం ఆధ్వర్య ంలో కోట పాడులో సిఐటియు కమిటీ సభ్యులు టిఎన్ఎం.సూరి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



పెదపాడులో...

బుట్టాయగూడెం : కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను ప్రభుత్వాలు హరించి వేస్తున్నాయని సిఐటియు సహాయ కార్యదర్శి ఎం.నాగమణి విమర్శించారు. మే డే స్ఫూర్తితో కార్మిక, కర్షక ఐక్యతతో హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. బుట్టాయగూడెం, రెడ్డిగణపవరం, దొరమామిడి, కోట రామచంద్రపురంలో సిఐటి యు, జెండాలను ఎగురవేశారు.

దెందులూరు : కొవ్వలి ఆటో యూనియన్ స్టాండ్‌లో ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి జె.గోపి సిఐటియు జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన ర్యాలీని ఎఐఎల్యు నాయకులు సత్యనారాయణ జెండా ఊపి ప్రారంభించారు. రమేష్, రాము కొవ్వలిలో ఆటో ర్యాలీకి నాయకత్వం వహించారు.

పెదపాడు : సిఐటియు, సిపిఎం, భవన నిర్మాణ కార్మిక సంఘం, ఆశ వర్కర్స్ యూనియన్, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెదపాడులో మేడే కార్యక్రమాలను నిర్వ హించారు. స్థానిక నాయుడుగూడెం రోడ్డులో నర్రా ఆంజనేయులు భవనం, బస్టాండ్ సెంటర్, వట్లూరు రోడ్, పాలకేంద్రం, గ్రంథాలయం, గని చెరువుగట్టు, నాయుడుగూడెంలో సిఐటియు, సిపిఎం జెండాలను ఎగురవేశారు. అనంతరం మేడే ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు పి.దుర్గ, మండల కార్యదర్శి రెడ్డి లక్ష్మణరావు, రైతు సంఘం మండల అధ్యక్షులు లింగం కృష్ణారావు, కార్యదర్శి గుండపనేని సురేష్, వ్యకాస నాయకులు షేక్ కరీముల్లా పాల్గొన్నారు.


లింగపాలెంలో..

పోలవరం : పోలవరం పంచాయతీ కార్యాలయం వద్ద సిఐటియు, సిపిఎం, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సిపిఎం మండల కార్యదర్శి గుడెల్లి వెంకట్రావు ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల గౌరవ అధ్యక్షులు బంగారు కృష్ణ, గిరిజన సంఘం కార్యదర్శి బొరగం భూచంద్రావు, సిఐటియు కార్యదర్శి పిఎల్ఎస్.కుమారి, సిఐటియు అధ్యక్షులు పి.కృష్ణ, వ్యవసాయ సంఘం కార్మికులు సముద్రాలు సాయి కృష్ణ, కార్పెంటర్ ప్రెసిడెంట్, తుమ్మి రాడా పోసిబాబు సెక్రటరీ లింగోజి భాస్కరరావు, పసుపులేటి భాస్కరరావు, సారేపల్లి జగదీష్, లింగోజి పోసిబాబు పాల్గొన్నారు.

కలిదిండి : స్థానిక ప్రధాన సెంటర్‌లోని రిక్షా స్టాండ్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో సిఐటియు జెండాను ఎగురవేశారు. స్వీట్స్ పంచారు. తొలుత మార్కెట్ యార్డ్ కార్యాలయం నుంచి ప్రధాన సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహి ంచారు. మండలంలోని పెదలంక, మూలలంక, భాస్కరరావ పేట, గుర్వాయిపాలెం, సానారుద్రవరం, చిన తాడినాడ, కొరుకొల్లు గ్రామాల్లో ప్రజాసంఘాలు, సిపిఎం ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి మహంకాళరావు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

నిడమర్రు : సిపిఎం, సిఐటియు, కార్మిక సంఘాల కమిటీ ఆధ్వర్యంలో నిడమర్రు, భువనపల్లి పెదనిం డకొలను, అడవికొలను, చానమిల్లి, భావయిపాలెం గ్రామాల్లో జెండా ఆవిష్కరించారు. నిడమర్రు ప్రజా సంఘాల కార్యాల యం వద్ద పిల్ల హరికుమార్ అధ్యక్షుతన నిర్వహించిన సభలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రమణరావు మాట్లాడారు.

జీలుగుమిల్లి : జీలుగుమిల్లి సిఐటియు స్థూపం వద్ద మండల కార్యదర్శి చిట్టిబొమ్మ కొండలరావు ఆధ్వర్యంలో జెండా వందనం చేశారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు ఆధ్వర్యంలో జెండా వందనం చేసి కార్మికుల కోసం పోరాడి అమరులైన కార్మిక సోదరు లకు సెల్యూట్ చేశారు. స్థానిక పశువుల హాస్పిటల్ సమీపంలో రైతు సంఘం ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. కార్యదర్శి సీతారామ య్య ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరిం చారు. అంబేద్కర్ కాలనీలో ఐద్వా కార్యదర్శి నేలటూరి నిర్మల జెండా ఆవిష్కరించారు.

జంగారెడ్డిగూడెం : ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే వేడుకను పురస్కరించుకుని స్థానిక వికాస్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు స్వీట్లు పంపిణీ చేశారు. మున్సిపల్ కార్మికులు, ఆటో వర్కర్స్, బిల్డింగ్ వర్కర్స్, ఆర్‌టిసి వర్కర్లు ఘనంగా మేడే వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వికాస్ విద్యాసంస్థల అధినేత జగన్ మాట్లా డుతూ తల్లిదండ్రులు లేని పిల్లలకు, పేద కుటుంబాల పిల్లలకు వికాస్ విద్యాసంస్థలో ఉచితంగా విద్యను అందిస్తామని తెలిపారు. కార్మికులకు ఎరుపు కండువాలను అందించారు.

ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు వాస సత్యనారాయణ ఆధ్వర్యంలో స్థానిక ప్రియదర్శని కళాశాలలో దళిత బహుజన సంఘాల జెఎసి నాయకులు ప్రియదర్శిని కళాశాల అధినేత డాక్టర్ అలుగు ఆనంద శేఖర్ అధ్యక్షతన మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ఏడాది పాటు వాటర్ వర్క్సులో, మున్సిపల్ పరిధిలో పనితనం చూపించిన దోసూరు నాగరాజు, కొండపల్లి సుబ్రహ్మణ్యం, పొడపాటి గంగాధర్‌రావులకు ప్రోత్సా హకాలు, బహుమతులు అందించి పూలతో దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ గర్శికూటి రాంబాబు, మానుకొండ కిషోర్, మల్లిపూడి రవి, శేఖర్, పేర్రాజు, శ్రీను, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

నూజివీడు రూరల్ : పట్టణంలో ఎఐటియుసి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పెద్ద గాంధీ బొమ్మ సెంటర్ వద్ద నుంచి పొట్టి శ్రీరాములు బొమ్మ సెంటర్, చిన్న గాంధీ బొమ్మ సెంటర్, మున్సిపల్ కార్యాలయం సెంటర్ మీదుగా బస్టాండ్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో చలసాని రామారావు, బత్తుల వెంకటేశ్వరరావు, చాట్ల పుల్లారావు పాల్గొన్నారు. తుక్కులూరులో సిపిఎం శాఖ కార్యదర్శి బందెల బాబురావు జెండా ఆవిష్కరించారు.


జంగారెడ్డిగూడెంలో...


కలిదిండిలో...


మండవల్లిలో...


ముసునూరులో...



నిడమర్రులో...


నూజివీడు రూరల్‌లో...


పోలవరంలో...


పెదవేగిలో...

ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి : ఎస్‌పి

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని జిల్లా ఎస్‌పి డి.మేరీప్రశాంతి అన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో స్పందన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహిం చారు. జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రాంతాల ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు ఎస్‌పి స్వీకరించారు. వాటి పరిష్కారానికి సంబంధిత పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమస్యలపై వినతులు, ఫిర్యాదులు అందించేందుకు వచ్చిన ప్రజలకు ఉచితంగా భోజన సదుపాయాన్ని శ్రీ సత్యసాయి సేవా సంస్థ వారు ఏర్పాటు చేశారు. ప్రతి సోమవారం ఏర్పాటు చేస్తామని ఆ సంస్థల జిల్లా అధ్యక్షు లు కానుమిల్లి శేఖరరావు, ఏలూరు సమితి కన్వీనర్ రామారావు తెలిపారు.

భూ సమస్యలపై దృష్టి సారించాలి

ఆగిరిపల్లి :రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలపై రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వాటిని తక్షణమే పరిష్కరించాలని నూజివీడు డివిజనల్ సబ్‌కలెక్టర్ ఆదర్శరాజేంద్రన్ అన్నారు. ఆగిరిపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం నిర్వహించిన డివిజనల్ స్థాయి స్పందన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రెవెన్యూకు సంబంధించి 12, హౌసింగ్‌కు సంబంధించి ఒకటి, పోలీస్‌శాఖకు సంబంధించి ఒకటి మొత్తం 14 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ ఎం.ఉదయభాస్కరరావు తెలిపారు.

జర్నలిస్టులకు నివేశన స్థలాలు మంజూరు చేయటంతో పాటు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నూజివీడు డివిజన్ నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం ఆగిరిపల్లిలో నిర్వహించిన డివిజన్ స్థాయి స్పందన కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్‌కు వినతిపత్రం అందించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - మండవల్లి

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో పూర్వ విద్యార్థులు సోమవారం సందడి చేశారు. 2010లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు పాఠశాలలో సోమవారం ఆత్మీయంగా కలుసుకుని ఆప్యాయంగా పలకరించుకున్నారు. తాము విద్య నేర్పిన విద్యార్థులు ఏ విధంగా స్థిరపడ్డారనేది ఉపాధ్యాయులు విద్యార్థులను అడిగి తెలుసుకుని విద్యార్థులతో సరదాగా గడిపారు. అనంతరం విద్య నేర్పిన గురువులను పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మెండ ఝాన్సీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వెంకటేశ్వరరావు, పూర్వపు ఉపాధ్యాయులు కాంతారావు, శ్యాంప్రసాద్, భాగ్యకుమారి, సురేష్, తులసి, సత్తిబాబు పాల్గొన్నారు.

In The Court Of The 1st Addl. District Judge (MACT) E.G.Dt., Rajamahendravaram
M.V.O.P. No. 630/2022

Between:

బూరుగుపల్లి శ్యామల రావు

...పిటీషనరు

మరియు

చేతన్ కుమార్ మెహతా మరియు అదర్స్

...రెస్పాండెంట్లు

1వ రెస్పాండెంటు:

చేతన్ కుమార్ మెహతా, తండ్రి: మోతీలాల్ మెహతా, C/o. మురళీ కృష్ణ, హిందువు, వయస్సు 46 సం॥లు, డ్రైవర్ ఆఫ్ లారీ నెం. AP 37 TF 3169, R/o. D.No. 4-164-8/4, 1st Ward, గణేష్ నగర్, తాడేపల్లిగూడెం, ప॥గో॥జిల్లా, పిన్: 534101.

పై నెంబరు ఒ.పి.లో శ్రీ కోర్టు వారు మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక తప్పుదారి పట్టిస్తూ కాలయాపన చేయుచున్నారు. కాబట్టి సదరు రెస్పాండెంటు వాయిదా రోజు అనగా **ది.09-05-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను.** లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

రాజమండ్రి, **జి.శ్రీనివాస్**
01-5-23. అడ్వకేట్, రాజమండ్రి.

పన్నుల వసూళ్లలో మున్సిపల్ కమిషనర్ కృషి అభినందనీయం

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

మున్సిపాలిటీలో బకాయి ఉన్న పన్నుల వసూళ్లలో మున్సిపల్ కమిషనర్ కె.భవానీప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బంది చేసిన కృషి అభినందనీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి అన్నారు. స్థానిక ఆలపాటి గంగాభవాని ఫంక్షన్‌హాలులో బత్తిన నాగలక్ష్మి ఆధ్వర్యంలో కమిషనర్ భవానీప్రసాద్ అధ్యక్షతన సోమవారం మే డే సందర్భంగా సంవత్సర కాలంలో సేవలు అందించిన వాటర్ వర్క్స్, సచివాలయ వాలంటీర్లకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ భవానీప్రసాద్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు.

జిసిసి సూపర్‌బజార్ ప్రారంభం

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

మండలంలోని బుట్టాయగూడెంలో రూ.10 లక్షలు జిసిసి నిధులు, రూ.8 లక్షలు ఐటిడిఎ నిధులు మొత్తం రూ.18 లక్షలతో నిర్మించిన జిసిసి సూపర్ బజార్, కాఫీ హౌస్ భవనాన్ని ఎంఎల్ఎ తెల్లం బాలరాజు సోమవారం ప్రారంభించారు. ముప్పినవారిగూడెంలో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కారం శాంతి, జెడ్‌పిటిసి సభ్యులు మొడియం రామ తులసి, వైస్ ఎంపిపి వరలక్ష్మి పాల్గొన్నారు.

నిధుల దారి మళ్లింపుపై నిరసన

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

వైసిపి ప్రభుత్వం 1415 ఆర్థిక సంఘం నిధులు దారి మళ్లించి గ్రామ పంచాయతీల అభివృద్ధిని నిర్వీర్యం చేయడం బాధాకరమని టిడిపి నాయకులు నిరసన తెలిపారు. మండలంలోని గురవాయిగూడెం టిడిపి కార్యాలయం వద్ద ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్ల కార్డులతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటర్న్‌షిప్ కోర్సుకు 20 మంది ఎంపిక

ప్రజాశక్తి - ఉంగుటూరు

నారాయణపురం శ్రీ అరవింద శతజయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫైనల్ ఇయర్ విద్యార్థులకు సెమిస్టర్ ఇంటర్నిటీలో భాగంగా కోయంబత్తూర్‌లోని ఆన్సీ సొల్యూషన్స్‌లో 28 మంది విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లో రూ.15, 500 స్టైఫండ్‌తో లభించిందని ప్రిన్సిపల్ డాక్టర్ టికె.విశ్వేశ్వరరావు తెలిపారు. సెమిస్టర్ ఇంటర్న్ షిప్ విజయవంతంగా పూర్తి చేసుకున్న విద్యార్థుల కు 30 నుంచి 50 వేల వరకు వివిధ రకాల ఉద్యోగ అవకాశాలను కంపెనీ యాజమాన్యం ఆఫర్ చేయబోతుందని ప్రిన్సిపల్ తెలిపారు.

'గో జాతిని సంరక్షించాలి'

ప్రజాశక్తి - మండవల్లి

గో జాతిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని ఎంఎల్ఎ దూలం నాగేశ్వరావు స్పష్టం చేశారు. మండలంలోని కానుకొల్లులో సోమవారం నిర్వహించిన వసంత సంబరాల్లో భాగంగా అఖిలభారత ఒంగోలు, పుంగనూరు గోజాతి ఆవుల ప్రదర్శన పాల పోటీల ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గో సంతతిని పెంపొందించ డానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి బహు మతులు అందించారు. ఈ కార్యక్రమ ంలో ఎంపిపిలు పెద్దిరెడ్డి శ్రీరామ దుర్గాప్రసాద్, అడవి వెంకట కృష్ణమోహన్, జెడ్‌పిటిసి సభ్యులు విజయ నిర్మల, కైకలూరు మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బలరామరాజు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది మనగా, ఏలూరు జిల్లా, కామవరపుకోట మండలం, రావికంపాడు పోస్టు, వెంకటాపురం గ్రామ కాపురస్తులు నా క్లయింట్ **కోటగిరి శ్రీకాంత్, S/o. నారాయణరావు** గారికి రావికంపాడు గ్రామంలోని ఆర్.యస్. నెం. 366/3 రు దాఖలా య. 3-54 ట్లు భూమి కలదు. సదరు భూమిని మా క్లయింటున్నూ, వారి కుటుంబ సభ్యులు కలిసి ది. 24-03-2005వ తేదీన విభాగపు దస్తావేజును వ్రాసుకొని కామవరపుకోట రిజిస్ట్రారు వారి ఆఫీసులో **దస్తావేజు నెం. 369/2005** రుగా రిజిస్ట్రేషన్ పొందియున్నారు. సదరు దస్తావేజు రీత్యా సి-షెడ్యూలు వాటా ఆస్తి నా క్లయింటు అయిన కోటగిరి శ్రీకాంత్ గారికి సంక్రమించి యున్నది. సదరు నా క్లయింటు ది. 01-04-2023వ తేదీన వారి ఇంటి దగ్గర నుండి అనగా వెంకటాపురం గ్రామము నుండి సదరు దస్తావేజును జిరాక్స్ తీయించుకొను నిమిత్తం కామవరపుకోట వెళ్ళుచుండగా మార్గం మధ్యలో సదరు దస్తావేజు పోయినది. ఎంత వెతికిననూ సదరు దస్తావేజు దొరికియుండలేదు. కావున సదరు పైన తెలిపిన దస్తావేజుపై ఎవరైననూ ఎటువంటి లావాదేవీలు జరిపిననూ లీగల్‌గా తగు చర్యలు తీసుకోవబడును. సదరు దస్తావేజు ఎవరికైనను దొరికిన యెడల ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

దేవరకొండ వెంకటేశ్వర్లు (వెంకట్)
ఏలూరు అడ్వకేట్, చాణిక్యపురి కాలనీ,
తేది:29-4-23 ఏలూరు, సెల్: 9848105942

మహారాజశ్రీ 7వ అదనపు జిల్లా జడ్జి, ప॥గో॥జిల్లా, ఏలూరు
ఐ.ఎ. నం. 191/2023
ఒ.యస్. నం. 26/2010

బిట్వీన్:

తంగెళ్ళ వెంకట రాంబాబు మరియొకరు

-పిటీషనర్స్/ వాదులు

మరియు

ఉప్పాల కళ్యాణి వగయిరాలు **-రెస్పాండెంట్లు**

పిటీషనరు దాఖలు చేసిన పబ్లికేషన్

పై నంబరు గల పిటీషన్‌లో 9వ రెస్పాండెంటు అయిన కోసూరి శ్రీనివాసరాజు, S/o. సుబ్బారావు, డో.నెం. 24-2-1, శివరావుపేట, విజయకుమార్ రాజు నగర్, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా వారికి పై కోర్టులో **ది. 12-5-2023 తేదీన ఉదయం 10.30 ని॥లకు** స్వయంగా గాని లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరయి తమ ఆక్షేపణలు తెలియపర్చుకొనవచ్చును. లేని ఎడల సదరు పిటీషన్ తమ పరోక్షమున విచారణ చేయుదురని యిందుమూలముగా తెలియచేయడమైనది.

ఆవుల జగన్మోహనరావు
పుప్పాల రామకృష్ణ
ఏలూరు అడ్వకేట్లు, అశోక్‌నగర్
ది.30-4-2023 ఏలూరు, ఏలూరు జిల్లా